# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

15 జూన్ 2026

సోమవారం

## బాస్కెట్‌బాల్ చరిత్రలో సరికొత్త రికార్డు.. 53 ఏళ్ల తర్వాత




బాస్కెట్‌బాల్ చరిత్రలో న్యూయార్క్ నిక్స్ (New York Knicks) జట్టు సరికొత్త రికార్డు సృష్టించింది. ఏకంగా 53 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఎన్‌బీఏ (NBA) కొత్త ఛాంపియనగా అవతరించింది. హోరాహోరీగా సాగిన ఎన్‌బీఏ ఫైనల్స్ పోరులో న్యూయార్క్ నిక్స్ జట్టు 4–1 తేడాతో సాన్ ఆంటోనియో (San Antonio) జట్టును మట్టికరిపించి ఘనవిజయం సాధించింది.

ఈ అద్భుత విజయంతో న్యూయార్క్ నిక్స్ ఫ్రాంచైజీ చరిత్రలోనే మూడోసారి ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. చివరిసారిగా 1973లో ఈ టైటిల్ గెలిచిన నిక్స్ జట్టు, మళ్లీ ఇన్నాళ్లకు కప్‌ను ముద్దాడటంతో ఆ జట్టు ఆటగాళ్ళు, అభిమానులు మైదానంలో సంబరాల్లో మునిగిపోయారు.

పటిష్ఠమైన సాన్ ఆంటోనియో జట్టుపై మొదటి నుంచీ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన న్యూయార్క్ నిక్స్, ఫైనల్ సిరీస్‌లో తిరుగులేని ఆటతీరుతో ఈ చారిత్రాత్మక విజయాన్ని తన సొంతం చేసుకుంది.

## రెంటల్ vs పర్సంటేజీ వివాదం- తేడా ఏంటి?



తెలుగు సినీ పరిశ్రమలో గత కొన్ని రోజులుగా ఒక పెద్ద వివాదం అందరిని ఆలోచనలో పడేసింది. ఒకవైపు భారీ బడ్జెట్ సినిమాలు విడుదలకు సిద్ధమవుతుంటే, మరోవైపు థియేటర్ల యజమానులు ఏకంగా ఎగ్జిబిషన్ ఆపేస్తామంటూ నిర్మాతలకు గట్టి వార్నింగ్ ఇచ్చిన సందర్భాలు కూడా కనిపించాయి.

### రెంటల్ విధానంలో అసలు సమస్య

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని సింగిల్ స్క్రీన్ థియేటర్లు అన్నీ రెంటల్ విధానంలో నడుస్తున్నాయి. ఈ విధత్తి ప్రకారం ఒక సినిమాకు కోటి రూపాయల గ్రాస్ వస్తే, అందులో థియేటర్ యాజమాన్యనికి కేవలం ఏడు లక్షల రూపాయలు అద్దె రూపంలో మిగులుతుంది.

### పర్సంటేజీ విధానంతో మారే లెక్కలు

ఈ సిస్టమ్ ప్రకారం నిర్మాతలు తమకు వచ్చే ఆదాయంలో మొదటి వారం 45 నుంచి 55 శాతం వాటాను థియేటర్ యజమానులకు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారాల్లో ఈ పర్సంటేజీ నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది.

### మల్టీప్లెక్స్‌లకు ఒక న్యాయమా?

ఈ పర్సంటేజీ సిస్టమ్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని మల్టీప్లెక్స్‌లలో ఇదే విధానంలో నడుస్తున్నాయి. మల్టీప్లెక్స్‌లకు ఒక న్యాయం, సింగిల్ స్క్రీన్స్‌కు మరో న్యాయం ఎందుకని యజమానులు ప్రశ్నిస్తున్నారు.

### సుదర్శన్ థియేటర్ ఓనర్ సంచలన వ్యాఖ్యలు

ఒక సినిమాకు కోటి రూపాయల గ్రాస్ వస్తే, తాము అందులో కేవలం ఏడు శాతం లోపు ఉంచుకుని, మిగతా 93 లక్షలు నిర్మాతలకు ఇచ్చేస్తున్నామని ఆయన స్పష్టం చేవారు. అదే మల్టీప్లెక్స్‌లో అయితే మొదటి వారం వాళ్ళు 45 శాతం ఉంచుకుని, నిర్మాతలకు 55 శాతం ఇస్తున్నారని ఆయన అసలు లెక్కలు బయటపెట్టారు.

### ఆదర్శంగా బాలీవుడ్ హిందీ మోడల్

బాలీవుడ్ సినిమాలు అన్నీ డైరెక్ట్ పర్సంటేజీ విధానంలోనే నడుస్తున్నాయని ఆయన గుర్తుచేవారు. ఇక్కడ కూడా ప్రతి సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్‌లలో ఆదే విధానం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేవారు.

## సడెన్‌గా అమ్మ నుంచి ఫోన్- ప్రెస్. మీట్‌ను మధ్యలో ఆపిన నితీశ్




అఫ్గనిస్తాన్‌తో ముడ వన్డేల సిరీస్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. అరంగేట్ర బౌలర్లు గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే చెరో మూడు వికెట్లు తీయగా, అర్శదీప్ సింగ్, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి తలో 2 వికెట్లు పడగొట్టారు. మ్యాచ్ అనంతరం నితీశ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు.

అతడిని విలేకర్లు ప్రశ్నలు అడుగుతూ ఉండగా మధ్యలో ఫోన్ రింగ్ అయింది. ఒక నిమిషం మాట్లాడటం ఆపేసిన నితీశ్ సారీ చెప్పి తన తల్లి నుంచి వచ్చిన ఫోన్‌కాల్‌ను లిఫ్ట్ చేనాడు. "అమ్మ! నేను ఐదు నిమిషాలు ఆగి చేస్తా" అని సమాధానం ఇచ్చి ఫోన్ కట్ చేనాడు. ఆ తర్వాత మళ్లీ ప్రెస్‌మీట్‌ను కొనసాగించిన నితీశ్ మరోసారి విలేకర్లకు క్షమాపణలు చెప్పాడు. ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. రాజస్థాన్ రాయల్స్ ఆ క్లిప్‌ను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది.



**తన తల్లికి తొలి ప్రాధాన్యం ఇవ్వడాన్ని లోకేస్ ప్రశంసించారు.**

‘క్రికెట్ అయినా, ప్రెస్ కాన్ఫరెన్స్ అయినా తొలి ప్రాధాన్యం అమ్మకే! వెల్ ప్లే నితీశ్"

– నారా లోకేశ్, ఏపీ మంత్రి (ఎక్స్‌లో పోస్ట్)

## 2-0తో టర్కీని చిత్తు చేసిన ఆస్ట్రేలియా!




ఫిఫా వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా జట్టు శుభారంభం చేసింది. కేనడాలోని వాంకోవర్ వేదికగా జరిగిన గ్రూప్-డీ ఓపెనింగ్ మ్యాచ్‌లో టర్కీపై 2-0 తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది.

- 27వ నిమిషంలో నెస్టోరి ఇరన్‌కుండా అద్భుత గోల్‌తో 1-0 ఆధిక్యం. ఆస్ట్రేలియా తరఫున గోల్ చేసిన అతి పిన్నవయస్కుడిగా రికార్డు!
- 75వ నిమిషంలో కానర్ మెట్‌కాఫ్ అద్భుత షాట్‌తో 2వ గోల్.
- 22 ఏళ్ల గోల్‌కీపర్ పాట్రిక్ బీచ్ అసాధారణ ప్రదర్శన – క్లీన్ షీట్‌తో ఆకట్టుకున్నాడు.
- గ్రూప్-డీ లో 3 పాయింట్లతో రెండో స్థానంలో ఆస్ట్రేలియా.

| గ్రూప్-డీ పాయింట్ల పట్టిక | | | | |
|---|---|---|---|---|
| స్థానం | జట్టు | మ్యాచ్‌లు | విజయాలు | పాయింట్లు |
| 1 | USA | 1 | 1 | 3 |
| 2 | ఆస్ట్రేలియా | 1 | 1 | 3 |

## పాకిస్తాన్ క్రికెటర్లకు ‘షేక్‌హ్యాండ్’ ఇస్తారా..?




- మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కు వేళ.
- శాంతి? విబేధమే? టాస్‌కు ముందే షేక్ హ్యాండ్ ఉంటుందా?
- మీడియా ప్రశ్నలకు హర్మన్‌ప్రీత్ సమాధానం: "మేము క్రికెట్ ఆడేందుకే వచ్చాం."
- ‘ఒత్తిడితో కూడిన మ్యాచ్‌ల్లోనే మజా ఉంటుంది’
- ‘పాక్‌తో మ్యాచ్ మా కోసం ఒక మ్యాచ్ మాత్రమే"
- ‘ఆపరేషన్ సిందూర్’ తరువాత భారత ప్లేయర్లు పాక్‌తో చేతులు కలపడం లేదు.
- మూడు పర్యాయాలు పాక్‌ను ఓడించిన టీమిండియా.
- నేడు ఇంగ్లాండ్‌లో ఆసక్తికర సమరం.